జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 4 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5



# రైతు సమస్యలను కేంద్ర మంత్రికి వివరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసి రాష్ట్ర రైతుల



మిగతా 2 లో...

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామరచర్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు.ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు.వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు.పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది.హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం.పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు.. ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా.. పేదోడి సొంతింటి కలను

మిగతా 2 లో...



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్,సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):** సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో రాష్ట్ర కమిటీ కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నది కానీ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులో ఉండడంతో ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం నాన్ ఫైనాన్షియల్ డిమాండ్లను నెరవేర్చామని ,ఫైనాన్షియల్ డిమాండ్లను దశలవారీగా నెరవేరుస్తామని అన్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా,ఉపాధ్యక్షులు సహదేవ్ రాష్ట్ర కార్యదర్శిలు జానకిరామ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కాజీపేట విజయవాడ మూడవ లైన్ కు జిల్లాలో స్థల సేకరణ పూర్తి చేయాలి
- కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** కాజీపేట – విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ

మిగతా 2 లో...

# రైతు సమస్యలను కేంద్ర మంత్రికి వివరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(మొదటి పేజీ తరువాయి...)

సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి,వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావు గారు, రెసిడెంట్ కమిషన్ గౌరవ్ ఉప్పల్ గారు పాల్గొన్నారు.ప్రధాన్ మంత్రీ ధన్–ధాన్య కృషి యోజన పి ఎం డికే వై పథకంలో తెలంగాణ జిల్లాల చేర్పు కోసం విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ & టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసి, తాజాగా ప్రారంభమైన ★★ప్రధాన్ మంత్రీ ధన్–ధాన్య కృషి యోజన పిఎండిడి కే వై లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం రూ.24,000 కోట్ల వార్షిక వ్యయంతో, ఆరు సంవత్సరాలపాటు అమలు చేయబోతున్న ఈ యోజన 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పనితీరు చూపుతున్న జిల్లాలకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని ప్రశంసించారు.ఉత్పాదకత పెంపు,పంటల వైవిధ్యీకరణ,నీటిపారుదల, నిల్వ, విలువవృద్ధి వంటి అంశాల్లో ఇది ఒక చారిత్రాత్మక పథకమని అన్నారు.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట, ములుగు,కొమురంభీం ఆసిఫాబాద్,సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను పీఎండిడి కే వై లక్ష్య జిల్లాల జాబితాలో చేర్చాలని అభ్యర్థించారు. ఈ జిల్లాలు వర్షాధార పద్ధతులపై అధికంగా ఆధారపడిన, తక్కువ ఉత్పాదకత కలిగిన, బలహీన రైతు వర్గాలను కలిగి ఉన్నాయి. కాబట్టి వీటిని పీఎం డి డి కె వై లో చేర్చడం వలన తెలంగాణ రైతుల సంక్షేమమే కాకుండా దేశవ్యాప్తంగా ఆహార భద్రత, విలువవృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడుతుందని వివరించారు.తెలంగాణ ప్రభుత్వం తన రాష్ట్ర పథకాలతో పూర్తి అనుసంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ యూనివర్శిటీలు భాగస్వామ్యంతో బలమైన జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేస్తుందని, అలాగే డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.ఆయిల్ పామ్ రైతుల రక్షణ–దిగుమతి సుంకం పునరుద్ధరణ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ పామ్ (NMEO-OP) అమలు క్రమంలో తెలంగాణ చేసిన కృషిని వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1.06 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశంలోనే అత్యధిక విస్తీర్ణం తెలంగాణదేనని తెలిపారు.దాదాపు 72 వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడుతున్నారని గుర్తు చేశారు.అయితే, ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్ సీపీఓ పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5% నుంచి 16.5%కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని, దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఫ్రెష్ ఫ్రూట్ Bunchees (FFBs) ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ గెలల టన్నుకు కనీస మద్దతు ధర రూ.25000 వచ్చేలా 2018లో ఉన్నట్లుగా 44% దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించేలా చొరవ తీసుకోవాలని కోరారు.వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ మినహాయింపు కోసం విజ్ఞప్తిఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12% జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.ఎరువుల సబ్సిడీ పెంపుపై విజ్ఞప్తి అదేవిధంగా ఫాస్ఫేటిక్ మరియు పొటాషిక్ (పి,కె) ఎరువులపై సబ్సిడీ పెంపు అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం న్యూట్రింట్ బేస్డ్ సబ్సిడీ (NBS) విధానం వల్ల యూరియాపై ఎక్కువ సబ్సిడీ ఉన్నందున,రైతులు దానిని విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఫలితంగా భూమిలో నత్రజని అధికమై,ఫాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాల వినియోగం తగ్గిపోతుందని ఆయన వివరించారు. దీనివల్ల నేలలో పోషక సమతుల్యత దెబ్బతింటోందని, పంట దిగుబడులు కూడా దీర్ఘకాలంలో పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా, 4:2:1 నత్రజని,ఫాస్పరస్, పొటాషియం సిఫార్సు నిష్పత్తి పూర్తిగా చెడిపోయి 2018–19లో 6.6:2.6:1కి పడిపోయిందని, ఇది రైతులకు మరియు దేశ ఆహార భద్రతకు ప్రమాదకరమని గుర్తు చేశారు.తక్కువ ధరలో యూరియా లభించగా, అంతర్జాతీయ ధరల ప్రభావంతో ఫాస్పరస్, పొటాషియం ఎరువులు ఖరీదుగా మారుతున్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో రైతులు సమతుల్య ఎరువుల వినియోగం చేయలేకపోతున్నారని, దీని వల్ల నేల సారవంతత తగ్గి, పంటలలో పోషకాల శోషణ సరిగా జరగడం లేదని వివరించారు. అలాగే పర్యావరణానికి కూడా ప్రమాదకరమైన నైట్రేట్ లీచింగ్, గ్రీన్ హౌస్ గ్యాస్ ఉద్గారాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. పాస్పరస్,పొటాషియం ,సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలి. అంతర్జాతీయ ధరల మార్పులను దృష్టిలో పెట్టుకుని, సబ్సిడీ నిర్మాణాన్ని పునః సమీక్షించాలి. అన్ని ఎరువులపై ఏకరీతీ సబ్సిడీ విధానం తీసుకువచ్చి, సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయం భవిష్యత్తు, భూమి సారవంతత మరియు దేశ ఆహార భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వీటన్నింటిపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారు సానుకూలంగా స్పందించి, వీటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)



నిజం చేసినా సమర్థవంతంగా చేశారు. పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది.పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు.రేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు. బావ , బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారు.ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది.ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు.మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా ప్రజలు డిసెంబర్ 3, 2023 న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చారు.మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండిఅక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.సన్న బియ్యం ఇచ్చే పని ఉంది.మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది.20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం.100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాదిచదువుకోండి చదువుకు ఏం కావాలో నన్ను అడగండి. ఎవరో సాయం చేయాలని ఎదురు చూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి.ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి.కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి. ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు.పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు.

## ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకరణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాజీపేట – విజయవాడ రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ తుది దశలో ఉందని తెలిపారు. ఈ భూ సేకరణ పూర్తి కావడమే ప్రాజెక్ట్ వేగవంతానికి కీలకమతుందని అన్నారు. ఈ మూడవ లైన్ పూర్తి అయితే రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయని, ముఖ్యంగా హైదరాబాద్–విజయవాడ–విశాఖపట్నం–చెన్నై మార్గాల్లో ట్రాఫిక్ తగ్గిపోతుందని వివరించారు. రైళ్ల ఆలస్యం తగ్గిపోవడంతో ప్రయాణికులకు, అలాగే పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన గడువు నాటికి పనులు పూర్తి చేసి, ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లాలని, భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. ఈ సమీక్ష లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని పూజల్లో పాల్గొన్న కూసంపూడి మహేష్



**సత్తుపల్లి సెప్టెంబర్03(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ జంగాల కాలనీలో ఏర్పాటుచేసిన ఏకదంతాయ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, అదేవిధంగా రాజీవ్ నగర్ కాలనీలో గల శ్రీరామ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి నవరాత్రుల సందర్భంగా పూజలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్‌ను విశిష్ట అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు పూజిస్తున్నారని, విగ్నేశ్వరుని ఆశీస్సులుఅందరిపై ఉండి, ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని,ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరికి ఎటువంటి నష్టం లేకుండా ప్రతి విషయంలోనూ ఆచి తూచి అడుగు వేసి, కార్యక్రమాలు క్షేమంగా జరుపుకునే జరుపుకునే విధంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పర్వతనేని వేణు,అద్దంకి అనిల్, ఉప్పు హనుమంతు,తిరుపతి శ్రీను, గుంజ వెంకటేశ్వర రావు, చాంద్ పాషా,మాధురి మధు, మిద్దె శ్రీను,రామిశెట్టి కృష్ణ,అబ్దుల్లా, అమరవరపు కృష్ణారావు,కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా కేశవరెడ్డి, ప్రకాశరావు




**సత్తుపల్లి సెప్టెంబర్03(ప్రజా జ్యోతి):** మూడేళ్ళకు ఒకసారి ప్రతిష్టాత్మకంగా జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ ఎన్నికలు బుధవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో జరిగినాయి .ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులుగా కేశవ రెడ్డి, సూర్య ప్రకాశరావు లను ఎన్నికయ్యారు.ఆర్థిక కార్యదర్శిగా జి.కృష్ణయ్య,సహాధ్యక్షులుగా బూరుగు దాసు,ఉపాధ్యక్షులుగా డి.కృష్ణయ్య, వాణి,సహాయ కార్యదర్శులుగా సాంబశివరెడ్డి, నర్సయ్య,ప్రచార కార్యదర్శిగా మధుసూదన రాజు, జిల్లా కౌన్సిలర్ లుగా యోగానందం,కమల కుమారి, మహబూబ్ ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వేల్పుల కృష్ణయ్య,రఘుపతి రెడ్డి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

### వేచిచూస్తున్నాము...ఉద్యమించడానికి సిద్ధమే

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత ధోరణిని గమనిస్తున్నామని,అనివార్యమైతే విశ్రాంత ఉద్యోగులుగా ఉద్యమానికి సమాయత్తంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కళ్యాణం కృష్ణయ్య, సుబ్బయ్యలు ప్రకటించారు. బుధవారం సత్తుపల్లి లోని సంఘ కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రిటైరైన ఉద్యోగులు సంవత్సరాల తరబడి తమకు రావలసిన డబ్బుల కోసం ఆవేదనతో ఎదురు చూస్తున్నారని అన్నారు.హైదరాబాదులొ మంగళవారం ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలలో ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆవేదన వ్యక్తం చేసారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న బకాయిల సాధన కొరకు అవసరమైతే ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేసారు.డిఏ బకాయీలు,పిఆర్సీ లపై చర్చే జరగలేదు.హెల్త్ కార్డుల విషయంలో అనేక మార్లు సమావేశాలు జరిపిన ప్రభుత్వం ఇకా చర్చిస్తామనే అంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలన్నిటికీ లిఖిత పూర్వక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘ నాయకులు బద్రుద్దీన్,అద్దంకి వెంకటరత్నం, రామిశెట్టి సుబ్బారావు, బివి.రామారావు,సరోజిని, సూరా సత్యనారాయణ, మాధవరెడ్డి,రత్తయ్య,పూర్ణ చంద్రరావు తదితరులు సత్తుపల్లి,వేంసూరు మండలాల నుండి పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ .. సిసిఎల్ఏ లోకేష్ కుమార్

- గ్రామ పాలనాధికారుల నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ
- సీసీఎల్ఏ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదారాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం,వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1000 భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఖమ్మం నగరంలోని సుగ్గుల వారి తోట ఏరియాలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం.అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ముఖ్యులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ షేక్ మక్బుల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం 23 వ డీవిజన ముస్తఫానగర్ రొడ్డు నెం 2 రామలయం దగ్గర వినాయక మండపం వద్ద జరిగిన అన్నదానం డీవిజన కార్పొరేటర్ షేక్ మక్బూల్ ప్రారంభించినారు అన్నదాత పొట్టబతిన తరుణ,శ్వేత దంపతులు తొ కలసి అన్నదానం చేసారు.వినాయక మండప కమిటీ బాధ్యులైన వడ్డెపలి వెంకటేశ్వర్లు పి శీను సిహెచ్ వెంకటేశ్వర్లు పుల్కం రమేష పానుగంటి రవి సామ లింగారెడ్డి ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిడిబీపల్లీ గ్రామంలో గుంతల మయంగా ఆర్ అండ్ బి రహదారులు





**కల్లూరు , ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గంగ దేవబోయినపల్లి గ్రామంలో కల్లూరు నుండి మధిర వెళ్లే ఆర్ అండ్ బి రహదారి గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా నిలువుటద్దంగా ఏర్పడ్డ గాని ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారి ఇంకా 15 రోజుల నుండి నరకయాతన అనుభవిస్తున్నారు ప్రమాదాలు తరచూ జరుగుతున్న గాని ద్విచక్ర వాహనదారులు కింద పడుతున్న గాని రాత్రి వేళలో వాహనాలు ప్రమాదాలకు నిలయంగా మారి ఇండ్ల పైకి వస్తున్నాయని గుంతలను తప్పించబోయి పలుమార్లు ఇంటి ముందుకు వచ్చిన వాహనాలు ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నాయని ఇంత జరుగుతున్నగాని ఆర్ అండ్ బి శాఖ అధికారుల సైతం పట్టించుకోకపోవడం ఆర్ అండ్ బి శాఖలో ఉన్న గ్యాంగ్ మ్యాన్లు సైతం గత పది సంవత్సరాల నుండి ఎక్కడ కూడా గుంతలలో పిరకడు మట్టి పోసింది లేదని కంటికి కనిపించడం లేదని వాళ్ళు ఆఫీసులకే అధికారులకు సేవలు చేస్తూనే ఉన్నారే తప్ప విధి నిర్వహణలో ఎక్కడ కనిపించడం లేదని గతంలో ఆర్ అండ్ బి రహదారిపై గుంతలు ఏర్పడితే తక్షణమే అధికారులు గ్యాంగ్ మాన్ లతో గుంతలను పూడ్చిచ్చి ప్రమాదాలను నివారించేవారని కానీ నేడు దానికి విరుద్ధంగా కల్లూరు మండల వ్యాప్తంగానే ఎక్కడ సిబ్బంది కనపడ టం లేదని గుంతలు పూడ్చలేని పరిస్థితులు ఉండటం వలన అధికారులు పనితీ రు నిదర్శనంగా మారిందని ఇప్పటికైనా కల్లూరు మండల అధికారులు స్పం దించి గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## భారీ జన సంద్రంతో ముఖ్యమంత్రి బహిరంగ సభకు ఎమ్మెల్యే మట్ట దంపతులు

- కల్లూరు మండలం నుండి సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**కల్లూరు సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ పథకాన్ని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సత్తుపల్లి శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మండలం నుండి భారీ జనసంద్రం తో సీఎం సభకు తరలి వెళ్లారు. బుధవారం కల్లూరు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి సత్తుపల్లి ఎమ్మెల్యే పిలుపు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆదేశాల మేరకు జనసంద్రంగా కదం తొక్కుతూ చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి పాదయాత్రలా నడుస్తూ పలకరిస్తూ ఆనందంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలను వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి సభలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో నియోజవర్గ స్థాయి ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిమాని మన ఎమ్మెల్యే మన కాంగ్రెస్ పార్టీ అంటూ భారీ సంఖ్యలో తొలిసారిగా సీఎం సభలో పాల్గొనడం సభా ప్రాంగణం కిక్కిరవడం ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంత్రి పొంగులేటి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి సభను విజయవంతం చేయటం ఖమ్మం జిల్లాకే వరాలుగా మారాయని తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా యొక్క స్థానాన్ని గుర్తు చేస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంతో కల్లూరు మండల ప్రజలు అర్షధ్వనుల నడుమ సాగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నేర్జాదేవి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## సీఎం మహాసభకు తరలిన గంగారం కాంగ్రెస్ యూత్ సభ్యులు

**సత్తుపల్లి సెప్టెంబర్03(ప్రజా జ్యోతి )** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం దాసరి మధుబాబు ఆదేశాల మేరకు అశ్వరావుపేట నియోజకవర్గం బెండాల పాడులో జరుగుతున్న సీఎం మహాసభకు కాంగ్రెస్ యూత్ సభ్యులు బుధవారం తరలినారు. గంగారం గ్రామం నుంచి సుమారు 200 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులు సీఎం సభకు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని, అదే తరహాలో బెండాలపాడు గ్రామం మొత్తం ఇందిరమ్మ కాలనీలతో పూర్తిగా నిండిపోయిందని, ఈనాడు రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం అభినందనీయంగా ఉందని అన్నారు. నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. సీఎం సభకు తరలిన వారిలో కోలగట్ల చెన్నకేశవరావు,కావేటి అప్పారావు,జలిబిలి వాసుదేవరావు,బండారు మారేష్ ,బత్తుల నారాయణ, యమల ముత్యాలరావు, కోటమార్తి జవహర్లాల్, వలపర్తి మోహన్ రావు, షేక్ సుభాని,షేక్ మీర్జావలి,చిన్ని వెంకటేశ్వరరావు, కాలసాని నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**కల్లూరు సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి**ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్. బుధవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీపీ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు వర్మా రామారావు అధ్యక్షతన జరిగిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం అనే కార్యక్రమానికి కల్లూరు మండల వ్యాప్తంగా ఎంతోమంది సహృదయంతో స్పాన్సర్ చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నోట్ బుక్స్, పుస్తకాలు, పెన్నులు, పలకలు అందించాలని దుడసంకల్పంతో అందరూ మూకుమ్మడిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం ఎంతో గొప్ప విషయమని ఇటువంటి గొప్ప కార్యక్రమానికి సహాయపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను అధికంగా నమోదు చేసే ప్రక్రియను ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ముందడుగు వేయాలని పిల్లల కొరత లేకుండా ప్రభుత్వ పాఠశాలలో పెంచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎందరో నిరుపేద పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు ఆధారమవుతున్న తరుణంలో వీరికి తోడుగా ప్రతి ఒక్కరు చేయూతని అందిస్తూ అటు ప్రభుత్వం ఇటు స్థానికులు సైతం పిల్లలకు కావాల్సిన సామాగ్రిని అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లాడ డీసీసీబీ బ్యాంకును సందర్శించిన చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు



**తల్లాడ, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడలో ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకును డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కవితను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు ఖాతాదారుల, రైతుల సమస్యలను పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బ్యాంక్ మేనేజర్ కవిత, డిప్యూటీ మేనేజర్ ఉషా, సూపర్వైజర్ ప్రభాకర్, బ్యాంక్ ఎఫ్ ఎల్ సి బాల మురళీమోహన్ రావు, సిబ్బంది ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని తహసిల్దార్ తో ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జూబ్లీ క్లబ్ వెనుక ఉన్న శ్రీ గణేష్ పూజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తాసిల్దార్ సైదులు తో కలిసి కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు అత్యంత భక్తితో జరుపుకుంటున్నారని భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నం రమేష్ అంబటి రఘుబాబు నరుగుల ఆనంద్ నరుగుల రవికుమార్ కన్నం నరేందర్ సందీప్ చందు విభూది శివ పానుగంటి వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలి జడల అంజయ్య







**కల్లూరు, సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులైన ప్రతి ఒక్కరితో పాటుగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న ప్రమాద బీమాను 10 లక్షల వరకు ప్రభుత్వం పెంచాలని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని మధిర రోడ్డులో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ నందు కల్లూరు మండల అధ్యక్షుడు పథకమూడి నరసింహచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల తొమ్మిదవ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎంతో ప్రమాదకరమైన విద్యుత్ రంగాన్ని ఆసరా చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఆ క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురైతే కనీసం పక్కనున్న వారు కూడా సహాయం చేయలేని స్థితిలో ఘోరంగా తమ ప్రాణాలను కోల్పోయి తమ కుటుంబాలను కష్టాలపాలు చేసుకుంటున్నారని, అటువంటి కుటుంబాలు ఆదుకోవటానికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలతో ప్రమాద బీమా తో పాటుగా, తద్వారా వితంతువులుగా మారిన మహిళలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి పిల్లలకు ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ రంగంలో, సమయపాలన లేకుండా 24 గంటలు పని చేసే కార్మికులు ప్రైవేటు ఎలక్ట్రిషన్లని కితాభించారు. చాలీ చాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ సరైన సమయానికి తిండి లేక పనులు చేస్తూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి దీర్ఘకాలిక వ్యాధులు చోకడంతో తమ పిల్లల్ని చదివించలేక కుటుంబాన్ని పోషించలేక అవస్థలు పడుతున్న 50 సంవత్సరాలు దాటిన ప్రైవేటు ఎలక్ట్రిషన్ లందరికీ 5000 రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఎలక్ట్రిషన్కు బ్యాంకు లింకేజీలతో సంబంధం లేకుండా కార్మిక శాఖ ద్వారా సగం సబ్సిడీతో లక్ష రూపాయలు రుణ సౌకర్యం అందించాలని కోరారు. ఎలక్ట్రిషన్ లందరూ ఐకమత్యంగా పనిచేసుకొని ఆత్మగౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యుత్ ఏఈ పి. వెంకట్ మాట్లాడుతూ త్రీఫేస్ విద్యుత్ వైరింగ్ లో లోడు సమానంగా మూడు పేసులకు అందేలా వైరింగ్ చేస్తూ విద్యుత్ వృధాను అరికట్టాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లందరూ విద్యుత్తు లైన్ల వలన కానీ ట్రాన్స్ఫార్మర్ల వలన కానీ ఏదైనా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నప్పుడు విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ సమాచారం డైరెక్ట్ సిబ్బందికి గాని తనకు గాని ఇవ్వాలని వారి సెల్ నెంబర్ ను, విద్యుత్ శాఖ ఎమర్జెన్సీ నెంబర్ను కూడా వారు అందరికీ తెలియజేశారు. 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మండల ఎలక్ట్రిషన్ అందరికీ తెలియజేశారు. అనంతరం సభ నిర్వాహకులు అతిధులందరినీ శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ధర్నా బాలరాజు, ఉపాధ్యక్షులు వీరబాబు,ప్రధాన కార్యదర్శి ఎస్ కే హాసిన్ షరీఫ్, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు జూపూడి జయరాజు, మీర్జా కమల్షా బేగ్, వలసల సురేష్, ఎస్.కె మోషన్ పాషా, ధర్నాసి కరుణాకర రావు, నయీమ్ భాష, భాష రాము, హరి, సంపసాల శ్రీనివాసరావు, ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

## మండలం చెరువుమాదారం గ్రామంలో రైతులపై విరుచుకుపడిన మండల అధికారి

- రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన మండల అధికారులు సస్పెండ్ చేయాలి





**ప్రజా జ్యోతి నేలకొండపల్లి** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాజురాంపేట గ్రామంరైతులు వరి నాట్లు వేసుకొని యూరియా దొరకక్క అవస్థలు పడుతుంటే యూరియా తెప్పించలేని ప్రభుత్వం రైతులు తెల్లవారుజాము నుండి ఎదురుచూస్తూ పాసుబుక్కులు ఆధార్ కార్డులు చేత పట్టుకొని లైన్లో పెట్టి ఎదురు చూస్తూ ఉంటే అధికారులు వచ్చిన యూరియాను సరైన రీతిలో రైతులకు నచ్చచెపుతూ యూరియాను పంచవలసిన అధికారులు రైతుల పట్ల ఆవేశంగా మాట్లాడి రైతులని నెట్టి వేలు చూపిస్తూ రైతులు తాగుబోతులు వ్యవసాయం ఎవరు చేయమన్నారని దురుసుగా అంటూ దారుణం రైతుల పట్ల అమర్యాదగా ప్రవర్తించిన అధికారుల్ని తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ డిమాండ్ చేస్తుంది ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు.టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ వున్నం బ్రహ్మయ్య, యేన్నబోయిన శ్రీను, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎల్లయ్య భూక్య సుధాకర్,K .శ్రీను, నెల్లూరి లీలా ప్రసాద్, చాగంటి మధు,Sk మస్తాన్, B.శంకర్

## యూరియా కొరతతో రైతుల తిప్పలు బారులు తీరిన రైతులు

- నాలుగు గ్రామాలకు కలిపి 110 యూరియా బస్తాలు మాత్రమే.
- ఎన్ని ఎకరాలు ఉన్న ఒక్క యూరియా బస్తా.
- రేపటి కోసం కూడా ఈరోజె టోకెన్లు.
- పోలీస్ బందోబస్తుతో యూరియా పంపిణీ.





**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి :**రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. 20 రోజులుగా యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం కాకరవాయి, బీరోలు, సుబ్లేడు, బచ్చోడు, పైనం పల్లి, తిరుమలాయపాలెం, తాళ్లచెర్వు, మహమ్మదాపురం, హైదర్ సాయి పేట, ఎర్రగడ్డ, తేట్టెలపాడు, జల్లేపల్లి, పిండిప్రోలు, పాతర్లపాడు గ్రామ పంచాయతీల వద్ద తెల్లవారుజాము నుండి రైతులు వందలాదిగా క్యూ లైన్ లో నిలుచున్నారు. బుధవారం సుమారు 110 బస్తాలు మాత్రమే యూరి యా వస్తుండడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. తెల్లవారుజామున 2 గంటల నుండి రైతులు క్యూ లైన్ లో నిల్చుని యూరియా కోసం బారులు తీరారు. ఉదయం 9 గంటలైనా కొన్ని గ్రామాలలో వస్తాయన్న 110 బస్తాలు రాకపోవడంతో టోకెన్లు తీసుకొని గ్రామపంచాయతీ ఎదుట పడిగాపులు కాస్తున్నారు.. ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఇస్తామనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. మరుసటి రోజు కూడా ఈరోజునే టోకెన్లు ఇస్తుండటంతో గ్రామపంచాయతీ ఎదుట రైతులు యూరియా కోసం బారులు తీరారు. యూరియా బస్తాలు తక్కువ ఉండటంతో రైతులు వరుసలో నిలబడటానికి పోటీపడ్డారు. పోలీసులు రైతులకు నచ్చజెప్పి వరుసలో ఉంచారు. యురియా కష్టాలను తొలగించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేకపోతే మండల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని రైతాంగం ఆవేదన చెందుతుంది.

# గ్రామపంచాయతీ సిబ్బందిపై అసభ్య ప్రవర్తన

- పంచాయతీ కార్యదర్శి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సదరు ఉద్యోగులకు, ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన పంచాయతీ కార్యదర్శి అక్రమాలకు ఒడిగడుతూ, పంచాయితీ కార్మికులతో అసభ్యంగా ప్రవర్తించడంతో బాధితులు సదరు పంచాయతీ కార్యదర్శి పై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్ అనే వ్యక్తి 9 నెలలుగా గ్రామంలోని గుగులోతు విజయ, గుగులోతు సరోజా, గుగులోతు నరేష్ ముగ్గురుని తొమ్మిది నెలల క్రితం గ్రామపంచాయతీ కార్మికులుగా పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి దగ్గర రూ. 10,000వేలు లంచం తీసుకోవడమే గాక వారు ఎనిమిది నెలల కష్టపడ్డ జీతం కూడా ఇవ్వలేదని బాధితులు తెలిపారు. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శి కి మూడు నెలలు భోజనం కూడా పెట్టామని కనీసం భోజనం పైసలు కూడా ఇవ్వక పోగా మార్చిలో జరిగిన ఈ జి ఎస్ ఆడిటింగ్ చేయడానికి వచ్చిన అధికారులకు కూడా భోజనం చేస్తే ఆ పైసలు కూడా కార్యదర్శి తీసుకున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా నాతో కలిసి అశ్లీల వీడియోలు చూడాలని వేధిస్తూ, మాతో పనిచేసే గుగులోతు నరేష్ ను నువ్వు ట్రాంజెండర్ గా మారితే నీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని నిత్యం వేధిస్తుండే వాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇవన్నీ భరించలేక మా జీతం మాకు ఇవ్వమని కోరగా అప్పటినుండి రేపు, ఎల్లుండి అని కాలం కడుపుకుంటూ వచ్చాడని వారు తెలివారు. సుమారు పది రోజుల క్రితం పంచాయతీ కార్యాలయనికి వెళ్లి మా జీతం ఇవ్వమని అడగగా అసభ్యమైన పదజాలంతో బూతులు తిడుతూ మీరు ఇక్కడ నుండి బయటకు వెళ్లాలని తిట్టారు. ఆరోజు నుండి ఎప్పుడు చూసినా విధులకు సరిగా రాకుండా తప్పించుకు తిరుగుతున్నారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సైబర్ జాగృక్త దివస్ లో భాగంగా బుధవారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ ,ఖమ్మం సైబర్ నేరాలపై , అవగాహన కార్యక్రమాలను ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ మరియు కవిత డిగ్రీ కాలేజ్ లలో నిర్వహించారు.దీనిలో భాగంగా ఆర్టిఏ –ఈ చలనా ఫ్రాడ్ ఫేక్ ప్రొఫైల్ స్కామ్ ,3) ఫేక్ కస్టమర్ కేర్ సర్వీస్ ఆన్లైన్ బుకింగ్స్ పిఎం – కిసాన్ యోజన . ఏపికే ఫ్రాడ్, పార్ట్ టైమ్ మీషో ఫ్రాడ్, వంటి నకిలీ మొబైలు అప్లికేషన్స్ , లింకులు వంటివి వాట్సప్ మరియు టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పంపి ఈ పథకం ద్వారా లాభాలు పొందుతారని ప్రలోభపెడతారని , ఒకసారి అప్లికేషన్ ఇనస్టాల్ చేసిన తరువాత వినియోగదారుడి ఫోన్ లో గల ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు, చోరీ అవుతున్నాయని ,వీటి మీద దేశం లో పలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.వాట్సప్ లో అనుమానాస్పద లింకులు క్లిక్ చెయ్యరాదని , ఓటపి లు ,బ్యాంక్ వివరాలు షేర్ చేయవద్దు అని తెలిపారు . సైబర్ నేరస్తులు పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా,తక్కువ సమయం లో,ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని , నమ్మకం కలిగిస్తారని , అనధికార లింకులు ,గ్రూప్ లు , ఏపీకె ఫైల్ ల పై నమ్మకం పెట్టుకోవద్దు అని ,ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి కంప్లయింట్ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి.ఫణిందర్ ,ఎస్. ఐ లు జి.రంజిత్ కుమార్ ,ఎం. విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్,కానిస్టేబుళ్లు ఎం. నాగేశ్వర రావు ,పి. సుప్రియ మరియు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్స్ పాల్ గోపాల్ కవిత డిగ్రీ కాలేజ్ ప్రిన్స్ పాల్ రోజా రాణి ,ఆయా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ముకుంద చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెరుకూరి రాజి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మంలో భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకుంటున్న వివిధ రకాల వినాయక మండపాల దగ్గర ఏర్పాటుచేసిన పలు పూజ కార్యక్రమాలకు,మహా అన్నదాన కార్యక్రమాలలో ఖమ్మం ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ముకుందా చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెరుకూరి రాజి పాల్గొని అన్నదాన సేవలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను,దాతలను, సేవా దృక్పథంతో మెలగాలని చేస్తున్న సేవలను కొనయాడి అభినందించారు. ఇలా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో సమైక్య భావంతో పాటు భక్తి భావం కూడా వెల్లివిరుస్తుందని ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం తనకి ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని చెరుకూరి రాజి ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**బోనకల్, సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారులైన ఆరుగురు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మొదటి విడతగా నిధులు జమ అయ్యాయి.ఇళ్ల బేస్మెంట్ లెవల్ పూర్తి కావడంతో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 1,00,000/– (ఒక లక్ష రూపాయలు) జమ చేయడం జరిగింది.ఆ నిధులను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు,ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పేదలను గుర్తించి తమకి ఇల్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, మండల కమిటీ సభ్యుడు పారా వెంకటమోహన్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటకూర వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకుడు మరీదు పెద్ద రాములు,వేల్పుల హనుమంతరావు,మరీదు వేణు, మరీదు వెంకటేశ్వరరావు,దొంతబోయిన వెంకయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దండాలయ్యా...ఉండ్రాళ్ళయ్యా

- ఘనంగా వినాయక నిమజ్జనం



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ప్రజలు బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. గ్లోబల్ రెయిన్బో స్కూల్ ఎదురుగా గడ్డి నరేష్ రెడ్డి ఇంటి ముందు ఏడు రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుడు నిమజ్జనానికి తరలి వెళ్లారు. భక్తులు బై బై గణేశా,జై గణపతి..జై జై గణపతి. గణపతి బప్పా మోరియా ఆధాలడ్డూ కాలియా అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. యువతీ, యువకుల నృత్యాలు, మహిళల పూజలు, భక్తుల కోలాటాలతో పట్టణమంతా శోభాయమానంగా కనిపించింది. వీధులని ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. భక్తులు అడుగడుగునా స్వామివార్లకు కర్పూర హారతులిచ్చారు. యువతీ యువకుల నినాదాలు మిన్నంటగా తీన్మార్ డాన్స్ లు, ప్రత్యేక డోల్, బ్యాండ్,డప్పుల చప్పులతో పాటు చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశ్వరుడిని స్థానిక గంగాదేవి చెరువు వద్ద విగ్రహానికి పూజలు చేసి "పోయిరా గణపయ్య పోయిరా" అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నప్రాసాధాలను పంపిణీ చేశారు.

## పొట్టి శ్రీరాములు సెంటర్ నందు రహదారిపై మండల టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు

**ప్రజా జ్యోతి నేలకొండపల్లి** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలఅధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో రైతుల ఆత్మహత్యల నివా రణ కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేసి సాగునీళ్లు అందిస్తే పుష్కలంగా ధాన్యం పండుద్దని దాంతో దేశంలోనే తెలంగాణకు అన్నపూర్ణగా పేరొచ్చింది అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలోని రైతులు కేసీఆర్ పాలనే బాగుందని విషయాన్ని మాట్లాడుతుంటే జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని మండిపడ్డారు.కాలేశ్వరం ప్రాజెక్టుకు పేరుతో సిబిఐ కి విచారణ కోసం అప్పగించటాన్ని తీవ్రంగా ఖండిస్తూనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు నాయకులు గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు యూత్ అధ్యక్షులు యూత్ కార్యదర్శి యూత్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.